క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం



ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం చేస్తున్న భక్తులు

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు అగనంపూడి ప్రాంతంలోని జూబిలీహిల్స్ కాలనీలో కొలువైన ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రుద్రాభిషేకం ఘనంగా జరిపించారు. జూబిలీ హిల్స్ పరిసర కాలనీల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అభిషేకంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సూర్యానారాయణ, సాయిరామ్, వెంకటరావు, జయ, రజిత, కనక భవాని తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సామాజిక కార్యకర్త రామఅప్పారావుకు సత్కారం



రామ అప్పారావును సత్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అగనంపూడి: అన్యాయానికి గురవుతున్న కార్మికులు, వారి కుటుంబాల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న వినియోగదారుల హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ పట్టా రామ అప్పారావు సేవలు ఎనలేనివని విశాఖ దళిత సంఘం నాయకుడు నిమ్మకూరి రమేష్ అన్నారు. అగనంపూడిలో సోమవారం ప్రజా సంఘాల నాయకులు రామ అప్పారావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వివిధ బీమా సంస్థలు నిబంధనల పేరిట బాధితులకు రావల్సిన సొమ్మును ఇవ్వకుండా తిప్పిస్తున్న క్రమంలో వారి పక్షాన నిలబడి వారికి న్యాయం చేస్తున్నారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో గుడే సుశీలా గజేంద్రరావు, మేడిశెట్టి ఉమామహేశ్వరరావు, పాముల వసంత్ తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక.. ఆత్మీయ వేడుక



కణితి హైస్కూల్ 1989-1990 విద్యార్థులు

కూర్మన్నపాలెం: అక్కడ ఆత్మీయత.. అనురాగాలు వెల్లివిరిశాయి. నవ్వుల పువ్వులు పూశాయి. కేరింతలు వినిపించాయి. అంతటి అపూరప ఘట్టానికి వేదికైంది కణితి జిల్లా పరిషత్ హైస్కూల్. ఈ పాఠశాలలో 1989-1990 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసి వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన నాటి విద్యార్థులు 35 ఏళ్ల తర్వాత సోమవారం పాఠశాల ఆవరణలో కలిశారు. ఆటపాటలతో సందడి చేశారు. నాటి ప్రధానోపాధ్యాయుడు గరిమెళ్ల సాంబశివరావు, ప్రకాశ్, ఉపాధ్యాయులు ఎస్. సరోజని తదితరులను ఘనంగా సన్మానించారు. స్వర్గీయులైన ఉపాధ్యాయులు,విద్యార్థులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ ప్రతినిధులు ఆంజనేయులు,శ్రీనివాసరావు, త్రినాథ్, సన్యాసిరావు,పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతకు ప్రాధాన్యం



సీఐఎస్ఎఫ్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీజీఎం మహంతి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో సోమవారం సీఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్ ఆధ్వర్యంలో ప్లాంట్‌లోని ఫైర్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన అగ్నిమాపక వారోత్సవాలను స్టీల్‌ప్లాంట్ సీజీఎం (వర్క్స్) రంజన్ మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ యంత్రాలు, పనిముట్లు రక్షణలో ఫైర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా సీజీఎం మహంతి, జీఎం ఫణికుమార్, ఉప కమాండెంట్ నవీన్‌కుమార్‌లు సీఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్‌కు చెందిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రమాదాల రక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.



స్ఫూర్తి ప్రదాత.. అందుకో మా నివాళి



వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు



మిందిలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న గుడివాడ అప్పలరామ్మూర్తి



ఆటోనగర్ వాసీవాలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వాసీవా అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్



భెల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సంస్థ ఏజీఎం (ప్రొడక్షన్) నిరాకర్ ముండా



అక్కిరెడ్డిపాలెం జెడ్పీ హై స్కూల్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం కాంతం, ఉపాధ్యాయులు

భారతరత్న, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అందించిన రాజ్యాంగంతో అన్ని వర్గాలకు ప్రజలకు సమాన హక్కులు సిద్ధించాయని కొనియాడారు. ఆ స్ఫూర్తిప్రదాత అడుగుజాడల్లో నడుద్దామని నాయకులు, వక్తలు పిలుపునిచ్చారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బొడ్డ గోవింద్ తదితరులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి తదితరులు

గాజువాక: జీవీఎంసీ 70వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నీలాతి అచ్చిబాబు, కొణతాల రాము, జనార్దన్ పాల్గొన్నారు.

- గాజువాక న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్ర పటానికి 13వ అదనపు జిల్లా జడ్జి జి.షణ్ముఖరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షురాలు బి.యశోధర వేదమణి, ప్రతినిధులు డి.చిరంజీవి, కె.సత్యవాణి పాల్గొన్నారు.
- డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాలకు జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నాయకులు ఎం.రాంబాబు, గొలగాని అప్పారావు, గొల్లరాము నివాళులర్పించారు.
- వందడుగుల రోడ్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు, కృష్ణంరాజు, శంకరరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.
- కూర్మన్నపాలెం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దువ్వాడ బ్రిడ్జివద్ద అంబేడ్కర్ విగ్రహానికి 86వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు, నాయకులు తాడి ప్రకాష్ రత్నం, మెడికల్‌బాబు, గెద్దం శ్రీను, బి.ఎ.స్వామి, పట్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: భెల్ (హెచ్‌పీవీపీ)లో సంస్థ ఏజీఎం (ప్రొడక్షన్) నిరాకర్ ముండా, డీజీఎం మధుసూదన్, సీనియర్ మేనేజర్ జి.చంద్రశేఖర్‌లు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కొల్లి దేముడు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



అగనంపూడి ఎస్సీకాలనీలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి: దేశ ప్రగతికి నాడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ముందు చూపుతో రూపొందించిన రాజ్యాంగమే కారణమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 85వ వార్డు అగనంపూడి ఎస్సీకాలనీలో జై భీమ్ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా సభలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలనే సంకల్పంతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విగ్రహ దాత, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి నక్కా రమణబాబు, సంఘ ప్రతినిధులు భీమునిపల్లి రమణబాబు, గురుమూర్తి, కత్తి తదితరులు పాల్గొన్నారు.

- ఆటోనగర్ వాసీవా భవనంలో వాసీవా, ఎస్సీ, ఎస్టీ ఎంటర్ ప్రెన్యూర్స్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ ఎంటర్ ప్రెన్యూర్స్ అధ్యక్షుడు ఎస్.ప్రశాంత్ కుమార్, ఐలా చైర్మన్ కె.సత్యనారాయణ రెడ్డి (రఘు తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.
- మిందిలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గుడివాడ అప్పలరామ్మూర్తి సీనియర్ సిటిజన్స్ ఓ.వెంకటరావు, అట్టా బ్రహ్మనందరావు తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం ఎం.ఎల్.ఎస్.కాంతం, ఉపాధ్యాయులు కుమారస్వామి, పీడీ ఇస్మాయిల్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు పూర్ణ

ముత్యాలు, కర్రి దేశేంద్ర, బలిరెడ్డి సత్యనారాయణ, గవర సోమశేఖర్, పులగాపురి ఆశాలత పాల్గొన్నారు.

- 79వ వార్డు పాత అగనంపూడి కూడలిలో మహాత్మాగాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు జి.పూర్ణానందశర్మ (పూర్ణ) అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహాత్మాగాంధీ సేవా సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు, గల్ల గణపతి, పట్టా రామకృష్ణ, సాయిరామ్ పాల్గొన్నారు.
- దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూదనరావు పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

బహుజన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

కూర్మన్నపాలెం: వడ్లపూడి దరి లక్ష్మీపురం కాలనీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి 87వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డగోవింద్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిత్రాడ వెంకటరమణ,సంతోష్, వెంకటసూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

- డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు కోమటి శ్రీనివాసరావు నివాళులర్పించారు.
- కణితి అంబేడ్కర్ కాలనీలోని నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, దానప్పలు,దామోదర్, ఆనంద్,గోవిందరాజులు,ఈశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అందరివాడు



పెదగంట్యాడ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గురుమూర్తిరెడ్డి తదితరులు

పెదగంట్యాడ: స్వేచ్ఛ, సమానత్వ హక్కుల జెండాను దేశ నలుమూలలా ఎగురవేసిన దార్శనికుడు బాబాసాహెబ్ అంబేడ్కర్ అని మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెదగంట్యాడ జంక్షన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, మంత్రి రాజశేఖర్, పల్లా చినతల్లి, కొయ్య భారతి, గంట్యాడ గోవిందరాజు, మంత్రి శంకరనారాయణ, ధర్మాల శ్రీను, టీకేటి పెంటయ్య, డాక్టర్ ఎస్ రాజారావు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 76వ వార్డు నడుపూరులోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి మంత్రి రాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రి శంకర్ నారాయణ,పీవీ రమణమూర్తి, బీఎస్ రాజు, మహేశ్వరరెడ్డి, గొందేశి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.
- జీవీఎంసీ 76వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కిల్లాన మునలయ్య, గూటూరు శంకరరావు పాల్గొన్నారు.

ఉక్కునగరం: ఉక్కునగరం యాజమాన్యం ఆధ్వర్యంలో టౌన్‌షిప్‌లోని సెక్టార్-6 అంబేడ్కర్ పార్కులోని అంబేడ్కర్ విగ్రహానికి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఎ.కె. బాగ్చీ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఎస్.సి పాండే, సిహెచ్. ఎస్.ఆర్.వి.జి.కె. గణేష్, జి.వి. ప్రసాద్, సలీం వి పురుషోత్తమన్, కార్పొరేటర్ గంగారావు, హెచ్‌ఆర్ జీఎంలు ఎం. మధుసూదనరావు, ఎన్. భాను పాల్గొన్నారు.

- ఆర్టీసీ స్టీల్‌సిటీ డిపోలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ పి. శ్రీనివాసరావు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.
- స్టీల్‌ప్లాంట్ స్టీల్‌క్లబ్‌లో జరిగిన హెచ్‌ఆర్ జీఎం, క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎం. మధుసూదనరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి వై. రవికుమార్, కోశాధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



నడుపూరులోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మంత్రి రాజశేఖర్



86వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉరుకూటి అప్పారావు తదితరులు



స్టీల్‌ప్లాంట్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న డైరెక్టర్ బాగ్చీ, ఉన్నతాధికారులు



ఆర్టీసీ స్టీల్‌సిటీ డిపోలో..



స్టీల్‌క్లబ్‌లో నివాళులర్పిస్తున్న జీఎం, అధికారులు



గాజువాక కోర్టులో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి షణ్ముఖరావు

వైభవంగా పెంటమాంబ పండగ



జాతరలో భక్తుల సందడి



పూజలందుకున్న పెంటమాంబ

పెదగంట్యాడ: నెల్లిముక్కు పరిసర 14 గ్రామాల ఆరాధ్య దేవత, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పెంటమాంబ అమ్మవారి పండగను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. వేకువజాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. దీంతో ఆలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం హోమం చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి పండగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బండ్ల వేషాలు, సాముగరిడీలు, తప్పెట గుళ్లు, విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలోఉత్సవ కమిటీ ప్రతినిధులు గొందేశి మహేశ్వరరెడ్డి, పులి వెంకటరమణారెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, గొందేశి సత్యారావు, పిట్ట కుంచారావు, శ్రీరామ్మూర్తి, గొందేశి సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయం వద్ద భక్తుల సందడి

అనుమానంతో వ్యక్తిపై దాడి



గాయాలతో గుర్తు తెలియని వ్యక్తి

అక్కిరెడ్డిపాలెం: గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం అర్ధ రాత్రి సమయంలో వాంబే కాలనీ వైపు రావడంతో కాలనీకు చెందిన కొందరు అతనిపై దాడిచేశారు. సీఐ పార్థసారథి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాత్రి సమయంలో అస్సాంకు చెందిన వ్యక్తి వాంబే కాలనీ వైపు వచ్చాడు. రాత్రి కావడంతో కాలనీకి చెందిన వారు భౌతిక దాడికి దిగారు. డయల్ 100కు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని చికిత్స మిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

పెదగంట్యాడ: అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు పెదగంట్యాడలోని అగ్నిమాపక కేంద్రంలో చైతన్య స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అలాగే కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం అగ్నిప్రమాదాల్లో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక దళ జిల్లా అధికారి ఎస్.గోపీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 21 వరకూ ఈ వారోత్సవాలు నిర్వహించనున్నామని చెప్పారు. వారం రోజుల పాటు అగ్నిప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే పాఠశాలల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నపుడు, అందులో చిక్కుకున్న వారిని ఎలా బయటకు తీయాలో మాక్ డ్రిల్ ద్వారా వివరిస్తామన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపకదళ సిబ్బంది పాల్గొన్నారు.



అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

చలివేంద్రాలు ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న సీఐ పార్థసారథి

గాజువాక: జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు బీసీ రోడ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గాజువాక సీఐ పార్థసారథి సోమవారం ప్రారంభించారు. నిర్వాహకురాలు కారుమూడి అను, ఫౌండేషన్ సభ్యులు బుజ్జి రావు, తాడి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉక్కు జనరల్ ఆస్పత్రి బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్టీల్‌ప్లాంట్ ఎం.ఎం విభాగం డీజీఎం లీనా ప్రారంభించారు. ఈ ఏడాది జూన్ 15 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల విశాఖ జిల్లా సేవా విభాగం సమన్వయకర్త ఆర్.ఎ. నాయుడు, సమితి కన్వీనర్ జి. రామకృష్ణ, బలిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ అందజేస్తున్న డీజీఎం లీనా